http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 13 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఏం చేద్దాం?



## సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు


## అనర్హుల నుంచే భారీగా దరఖాస్తులు

## అయోమయంలో అధికారులు!

- అనర్హులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు
- కొందరు అధికార పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు విషయాన్ని ప్రస్తావిస్తున్నారు
- గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు ఉన్నప్పటికీ లేవని పలువురు దరఖాస్తులు

హైదరాబాద్

గతేడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు ఉన్నప్పటికీ లేవని పలువురు దరఖాస్తులు చేసుకున్నట్లు సర్వేలో బయటపడుతోంది. సర్వేయర్లు కొళ్ల ఇళ్లను మంజూరు చేసేందుకు గత నెల నుంచి దరఖాస్తులు చేసుకున్న వారి దగ్గరకు వెళ్లి పరిశీలించగా సొంతిళ్లు ఉన్నా దరఖాస్తులు చేసుకున్నట్లు గుర్తించారు. నారాయణపేట జిల్లా ధన్వాడలో ఇందిరమ్మ ఇళ్లను శిక్షణ కలెక్టర్ పరిశీలించారు. ఈ పట్టణంలో మొత్తం 3,043 ఇళ్లు ఉన్నాయి. ఇందులో ఆస్తి పన్ను చెల్లించేవి 2,053 మాత్రమే. అంటే 990 ఇళ్లు పడిపోయినవి లేదా పునాదికే పరిమితమైనవే ఉన్నాయని తెలుస్తుంది. అయితే ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం 2486 దరఖాస్తులు వచ్చాయి. అంటే కొందరు సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేశారని తెలుస్తుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అనర్హులే ఎక్కువగా దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలు, 11 మండలాల నుంచి మొత్తం 1,48,780 దరఖాస్తులు వచ్చాయి. కానీ ఇక్కడ 1,24,877 కుటుంబాలు, అలాగే 1,38,111 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి కన్నా ఎక్కువ ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. కుటుంబాలు, రేషన్ కార్టుల వివరాలు పాతవి, - మిగతా3లో



## పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు

- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు!
- ఎన్నికల కోడ్‌ను తప్పుపట్టడం సరికాదన్న ఎన్నికల సంఘం
- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు జరుగుతాయని వెల్లడి
- 2023 మార్చిలోనే లా కమిషన్‌కు తెలిపిన ఈసీ

## తెలంగాణ ప్రపంచంతో

# పోటీ పడాలి

- పార్టీతో సంబంధం లేదు
- ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి
- మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన రేవంత్
- తనకు ఎలాంటి భేషజాలు లేవు
- త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయి
- విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలి




హైదరాబాద్

మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని సభలో ప్రసంగిస్తూ చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "విపక్ష నేతలైనా అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణాల విషయాలపై కేంద్రం సహకరించాలని ప్రధానమంత్రి మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి త్వరగా పరిపూర్ణమవుతుంది. - మిగతా3లో



## ట్రంప్ ప్రమాణస్వీకారానికి

## ఎస్.జైశంకర్

- డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారు
- అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి
- ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు.


# తగ్గేదిలే!

- హైటెక్ సెటప్‌తో స్టేడియం తలపించేలా బరులు
- కోట్లలో కోళ్ల పందేలు
- సంక్రాంతి సందడి జోరందకుంది
- తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం
- ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు.
- సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు
- ఆంధ్రాలో జరుగుతున్న కోడి పందాలకు తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న వైనం



ఏలూరు / హైదరాబాద్

సంక్రాంతి సందడి జోరందకుంది. తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం చేస్తున్నారు. కోర్టు ఆదేవాలతో బరులపై కొరడా ఝులిపిస్తున్నారు పోలీసులు. ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు. ఏకంగా స్టేడియాన్ని తలపించేలా హంగు ఆర్భాలు చేస్తున్నారు. వానొచ్చినా సరే ఆట కొనసాగేలా రూఫ్ టాప్ బరి చుట్టూరా స్క్రీన్లు లైవ్ - మిగతా3లో




## ఛత్తీస్‌గఢ్‌లోని భారీ ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం
- ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం
- ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం

## రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం

# నట్టేట ముంచింది



- రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నది
- కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. - మిగతా3లో

# టాఫీలు, క్యాండీల అమ్మకాలను దెబ్బకొట్టిన యూపీఐ లావాదేవీలు

కొత్త ఆవిష్కరణలు పాత తరం వస్తువుల తయారీని దెబ్బతీస్తుంటాయి. ఇది వ్యాపారంలో అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు ఎల్‌సీడీ ఎల్ఈడీ ఫ్లాట్ ప్యానెళ్ల ఆవిష్కరణ తర్వాత పాత డబ్బా టీవీలు అటకెక్కాయి. టేప్ రికార్డర్లను సీడీ, డీవీడీ ప్లేయర్లు దెబ్బకొట్టగా, స్మార్ట్ ఫోన్లు సీడీ ప్లేయర్లతో పాటు అనేక పరికరాలను దెబ్బకొట్టాయి. కాలక్రమంలో ఇది సహజం. అయితే నగదు చెల్లింపుల విషయంలో వచ్చిన ఓ ఆవిష్కరణ ఓ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టింది. అదే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నగదు చెల్లింపుల విషయంలో భారత్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతోంది. ఆ విషయం పక్కనపెడితే.. యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాక టాఫీలు, క్యాండీలు, చిన్న చిన్న చాక్లెట్ల వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నది. అదెలా అంటే!




కిరాణా షాపులు, పాన్ డబ్బాలు, కూల్ డ్రింక్ స్టాళ్లు, హొటళ్లు, రెస్టారెంట్లు సహా సూపర్ మార్కెట్లలో ఏవైనా వస్తువులు తీసుకున్నప్పుడు నగదు రూపంలో వాటి ధరకు సరిపడా చెల్లించే అవకాశం ఉండదు. ఉదాహరణకు ఏదైనా వస్తువు ధర రూ. 296 అయితే మనం రూ. 300కు సరిపడా నోట్లను దుకాణదారుడికి ఇస్తుంటాం. ఆ వ్యాపారి మిగిలిన రూ. 4కు చిల్లర ఉంటే ఇస్తాడు. లేదంటే "చిల్లర లేదు – టాఫీ లేదా క్యాండీ తీసుకోండి" అంటూ ఒక్కొక్కటి ఒక రూపాయి విలువ కల్గిన 4 టాఫీలను చేతిలో పెట్టేవారు. చిల్లర ఉన్నా సరే.. వ్యాపారులు వీటిని కస్టమర్లకు అంటగట్టేవారు. తద్వారా వీటి అమ్మకాల ద్వారా కూడా వారికి లాభం వచ్చేది.

ఇటు కస్టమర్లు సైతం "సర్లే.. చిల్లర లేదు కదా" అనుకుంటూ వాటిని తీసుకుని జేబులో వేసుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా చిల్లర నాణేలకు బదులుగా టాఫీలను ఇవ్వడం చూడ్డానికి చిన్నదిగా కనిపించినా వేల కోట్ల మొత్తంలో వ్యాపారం సాగేది. ఒక దుకాణంలో రోజు మొత్తంలో వందల నుంచి వేల రూపాయల విలువైన టాఫీలు, క్యాండీలు ఇలా అమ్ముడుపోతుండేవి. కానీ ఇదంతా గతం. ఎందుకంటే ఇప్పుడు భారతదేశంలో నగదు లావాదేవీల స్థానాన్ని డిజిటల్ లావాదేవీలు ఆక్రమించాయి. అవే ఇప్పుడు టాఫీ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టాయి.

ఎందుకంటే.. యూపీఐ విధానం ద్వారా బిల్లు ఎంతైతే అంతే మొత్తంలో చెల్లించే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే పైసాతో సహా కచ్చితమైన మొత్తంలో యూపీఏ ద్వారా పేమెంట్ చేయవచ్చు. దీంతో చిల్లర లేదు అని సాకు చూపుతూ టాఫీలను, క్యాండీలను అవసరం లేకున్నా అంటగట్టే పరిస్థితి లేకపోయింది.

**బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలు**

ఒకప్పుడు భారత్ వంటి దేశంలో డిజిటల్ లావాదేవీలు సాధ్యమా అని కాంగ్రెస్ పార్టీకి చెందిన పి. చిదంబరం వంటి నేతలు హేళన చేశారు. "కూరగాయలు అమ్ముకునే వ్యక్తులు 'పాయింట్ ఆఫ్ సేల్' మెషీన్లను పెట్టుకుని కూర్చుంటారా?.. ఒకవేళ కూర్చొన్నా వారికి ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందా? పెద్దగా చదువుకోనివారు ఇలాంటి లావాదేవీలు చేయగలరా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కానీ 5జీ ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరగడమే కాదు.. వాటితో పాటు డిజిటల్ లావాదేవీలు నానాటికీ పెరిగాయి. అందులోనూ యూపీఐ విధానం ప్రపంచంలోనే సరికొత్త చరిత్రను సృష్టించింది. కూరగాయలు అమ్మేవారే కాదు, చెప్పులు కుట్టేవారు.. చివరకు భిక్షాటన చేసేవారు సైతం %ు=% కోడ్ చూపిస్తూ డిజిటల్ పేమెంట్లను స్వీకరిస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం గత నెల (డిసెంబర్, 2024)లో జరిగిన యూపీఐ లావాదేవీలు సంఖ్య 16.73 బిలియన్లు. అంతకు ముందు నెల 15.28 బిలియన్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు జరిగాయి.

ఓ అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా 13 మిలియన్ల కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఇన్ని దుకాణాల్లో ఇదివరకటిలా నగదు లావాదేవీలు జరిగినప్పుడు అమ్ముడుపోయే టాఫీలు, క్యాండీలు ఇప్పుడు దాదాపు లేకుండా పోయాయి. ఎవరైనా పిల్లలు వాటిని కోరుకుని కొనుక్కుంటే తప్ప టాఫీలు, క్యాండీలు అమ్ముడుపోవడం లేదు. యూపీఐ రాకముందు టాఫీలు, క్యాండీలు తయారు చేసే బడా కంపెనీలు మార్స్, నెస్లే, పార్లే, ఏడాదికేడాది తమ వ్యాపారంలో వృద్ధిని చూశాయి. కానీ ఇప్పుడు ఏడాదికేడాది ఆ వృద్ధి తిరోగమనంలోనే కనిపిస్తోంది. దీనంతటికీ కారణం యూపీఐ. నగదు రహిత లావాదేవీల్లో యూపీఐ వాటా కూడా ప్రతియేటా పెరుగుతోంది. 2022-23 ఏడాదిలో నగదు రహిత (డిజిటల్) రిటెయిల్ లావాదేవీల్లో యూపీఐ వాటా 73.17 శాతం. యూపీఐ కాకుండా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిపే డిజిటల్ చెల్లింపుల్లోనూ కచ్చితమైన మొత్తాన్ని చెల్లించే అవకాశం ఎలాగూ ఉంటుంది. మొత్తంగా డిజిటల్ పేమెంట్ విధానం టాఫీ, క్యాండీ పరిశ్రమను దారుణంగా దెబ్బతీస్తోంది.

# ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఎస్.జైశంకర్

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20 ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భారతదేశం తరఫున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అమెరికా కొత్త పాలనాధికారులతో పాటు వివిధ దేశాల అధినేతలతో జైశంకర్ చర్చలు జరిపే అవకాశాలున్నట్టు విదేశాంగ శాఖ ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్-వాన్స్ ఇనాగరల్ కమిటీ ఆహ్వానం మేరకు 47వ దేశాధ్యక్షుడుగా డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారని ఎంఈఏ తెలిపింది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు. గత నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌పై రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ విజయం సాధించారు. అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదికగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.




ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

జైశంకర్ గత పర్యటన

కాగా, దీనికి ముందు గత డిసెంబర్ 24 నుంచి 29 వరకూ జైశంకర్ అమెరికాలో అధికార పర్యటన జరిపారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా ట్రంప్ నామినీ మైఖేల్ వాల్ట్జ్‌ను కలుసుకున్నారు. ట్రంప్ కొత్త అడ్మినిస్ట్రేషన్, భారత ప్రభుత్వం మధ్య జరిగిన తొలి అత్యున్నత స్థాయి సమావేశం ఇది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలతో సహా పలు అంశాలపై జైశంకర్, వాల్ట్జ్ ఈ సమావేశంలో చర్చించారు.

# పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు

ఎన్నికల కోడ్‌పై అభ్యంతరం తెలుపుతూ జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లులో చేసిన పలు ప్రతిపాదనలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తిరస్కరించింది. ఎన్నికల కోడ్ అమలైతేనే స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని పేర్కొంది. ఎన్నికల నియమావళి వల్ల ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ పాలనాపరమైన స్తబ్దత ఏర్పడుతుందని రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించడాన్ని తప్పుపట్టింది. ఈమేరకు తమ స్పందనను 2023 మార్చిలోనే లా కమిషన్‌కు ఈసీ సమర్పించింది. ఈ అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని జమిలి ఎన్నికల కమిటీకి కూడా ఎన్నికల సంఘం అప్పట్లో ఒక నివేదికను అందించింది. పదేపదే ఎన్నికలు జరిగితే పదేపదే ఎన్నికల కోడ్ అమలవుతుంది. అలాంటి సమయాల్లో ప్రభుత్వ విధానాల అమలు తాత్కాలికంగా నిలిచిపోతుంటుంది. ఈ పరిస్థితి తలెత్తకుండా ఏం చేయొచ్చు అనే దానిపై కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని లా కమిషన్ సేకరించినట్లు తెలిసింది.



**లా కమిషన్‌కు ఈసీ ఫీడ్‌బ్యాక్**

అన్ని పార్టీలను సంప్రదించిన తర్వాతే ఎన్నికల కోడ్‌ను అమల్లోకి తెస్తాం. ఆయా పార్టీల సమన్వయంతోనే దాన్ని అమలు చేస్తాం. ఎన్నికల కోడ్ అమలుతో రాజకీయ పార్టీలు, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం పెరుగుతుంది. సాధ్యమైనంత తక్కువ కాలం పాటే ఎన్నికల కోడ్ అమల్లో ఉండేలా ఎన్నికల సంఘం జాగ్రత్తలు తీసుకుంటుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తేదీకి, పోలింగ్ తేదీలకు పెద్దగా గ్యాప్ ఉండకుండా ఈసీ పక్కా ప్రణాళిక రచిస్తుంది.

ఎన్నికల కోడ్ గురించి బిల్లులో ఏముంది?

జమిలి ఎన్నికల విధానంతో ముడిపడిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులపై ప్రస్తుతం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమగ్ర అధ్యయనం చేస్తోంది. ఈ తరుణంలో ఎన్నికల కోడ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) గతంలో స్పందించిన వివరాలు తెరపైకి రావడం గమనార్హం. జమిలి ఎన్నికలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులో ఎన్నికల కోడ్ గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. "ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లో ఎలక్షన్? కోడ్‌ను అమలు చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు, రోజువారీ జరగాల్సిన ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుంది. ఎన్నికల కోడ్ అమలు వల్ల ఇతరత్రా విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందికి ఎన్నికల విధుల కేటాయింపునకు సంబంధించిన నిర్ణయాలు క్లిష్టతరంగా మారుతాయి. అవసరమైన సందర్భాల్లో ఎన్నికల సిబ్బంది విధులను నిర్వర్తించాల్సి వ్యవధిని పొడిగించడం సాధ్యపడదు" అని ఒక జమిలి ఎన్నికల బిల్లులో పొందుపరిచారు.

## ఛత్తీస్‌గఢ్‌లోని భారీ ఎన్‌కౌంటర్



రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ముగ్గురు నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. భద్రతా బలగాలు నక్సల్స్ ఏరివేత ఆపరేషన్‌లో ఉండగా ఇంద్రావతి నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నట్టు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరాజ్ పి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు స్పెషల్ టాస్క్ ఫోర్స్ జిల్లా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు చెప్పారు. ఇరువైపుల నుంచి కాల్పులు నిలిచిపోగానే ఘటనా ప్రాంతం వద్ద యూనిఫాంతో ఉన్న ముగ్గురు నక్సల్ మృతదేహాలు లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు వివరించారు.

ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం

కాగా, ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జనవరి 6న నారాయణపూర్, దంతేవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో ఐదుగురు నక్సల్స్, జనవరి 9న సుక్మా జిల్లాలో ముగ్గురు నక్సల్స్ హతమయ్యారు. జనవరి 3న రాయపూర్ డివిజన్‌లోని గరియబండ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 219 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 17 మందికి గాయాలు



**డెహ్రాడూన్:** ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పింది. లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు. 17 మంది గాయపడ్డారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లోని పౌరి గర్వాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. శ్రీనగర్ ప్రాంతంలోని దహల్చోరి దగ్గర కొండ దిగువన వంద మీటర్ల దూరంలో అది బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మరణించారు. 17 మంది గాయపడ్డారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పౌరి గర్వాల్ జిల్లా అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ.8,500.. కాంగ్రెస్ హామీ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలోకి వస్తే విద్యావంతులైన నిరుద్యోగులకు నెలకు రూ. 8,500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. 'యువ ఉడాన్ యోజన' పథకం కింద ఏడాది పాటు ఈ ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. యువతకు కంపెనీల్లో శిక్షణతోపాటు ఈ ఆర్థిక సహాయాన్ని వాటి ద్వారా అందజేస్తామని పేర్కొంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ఎన్నికల హామీ పోస్టర్లను విడుదల చేశారు. కాగా, ఈ పథకం గురించి సచిన్ పైలట్ వివరించారు. ఇది ఉచిత స్కీమ్ కాదని తెలిపారు. 'ఒక కంపెనీ, ఫ్యాక్టరీ లేదా సంస్థలో నైపుణ్యాలను ప్రదర్శించే యువతకు మేం ఆర్థిక సహాయం అందిస్తాం. ఆ కంపెనీల ద్వారానే వారు ఆ డబ్బు పొందుతారు. ఇది ఇంట్లో కూర్చొని డబ్బు పొందే పథకం కాదు' అని అన్నారు. శిక్షణ పొందిన రంగాల్లో యువత రాణించడమే ఈ పథకం ఉద్దేశమని ఆయన తెలిపారు. తద్వారా నైపుణ్యాలను వారు మెరుగుపరుచుకునేందుకు ఇది దోహదం చేస్తుందని అన్నారు. మరోవైపు జనవరి 6న 'ప్యారీ దీదీ యోజన'ను కాంగ్రెస్ ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ఢిల్లీలోని మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే జనవరి 8న 'జీవన్ రక్షా యోజన'ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ పథకం కింద రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందిస్తామని హామీ ఇచ్చింది. కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.



## బీజేపీ సీఎం అభ్యర్థిత్వంపై కేజ్రీ వ్యాఖ్యలకు బిధూరి కౌంటర్

న్యూఢిల్లీ: బీజేపీ తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసిందంటూ అరవింద్ కేజ్రీవాల్ చెప్పడాన్ని ఆ పార్టీ మాజీ ఎంపీ రమేష్ బిధూరి తోసిపుచ్చారు. తనపై తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారంటూ కేజ్రీవాల్‌పై మండిపడ్డారు. ఏ పదవికి తాను హక్కుదారుని కాదని, పార్టీకి విధేయ కార్యకర్తను మాత్రమేనని చెప్పారు. "పార్టీ నాకెంతో ఇచ్చింది. ఏ పదవిని నేను కోరడం లేదు. అరవింద్ కేజ్రీవాల్ నిరంతరం నాపై తప్పుడు ప్రచారం సాగిస్తూనే ఉన్నారు. నా వైపు నుంచి ఆయన సీఎం అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం చూస్తే ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందని ఆయన అంగీకరించినట్ట అర్థమవుతోంది. తన ఓటమిని కూడా ఆయన అంగీకరించారనే అనుకోవాలి. ఎందుకంటే ఢిల్లీ ప్రజలు ఆయనపై చాలా ఆగ్రహంతో ఉన్నారు. లిక్కర్ కుంభకోణం, విద్యా కుంభకోణం, హెల్త్ స్కామ్, శీషమహల్ స్కామ్, రోడ్ల దుస్థితి, కలుషిత మంచి నీటి దుస్థితి నుంచి విముక్తి పొందాలని ఢిల్లీ ప్రజలు కోరుకుంటున్నారు" అని బిధూరి ఒక ప్రకటనలో తెలిపారు.

# తగ్గేదిలే!



-మొదటిపేజీ తరువాయి

టెలికాస్ట్.. లైటింగ్ స్టేజ్..అదిరేటి సౌండ్ సిస్టమ్.. ఇలా ఒకటా రెండా ఈసారి సంక్రాంతి సంబరాలకు కళ్లు చెదిరే ఎఫెక్ట్ ఇస్తున్నారు. కోట్లలో సిరులు కురిపించే పందాల కోసం లక్షలకు లక్షలు ఖర్చు చేసి బరులు సిద్ధంచేసేశారు. కోడి పందాలు లేకపోతే అది సంక్రాంతి కాదంటున్నారు నిర్వాహకులు. సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు . ఇదంతా ఒకవైపు. మరోవైపు బరి తెగిస్తే బెండు తీస్తామని పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పందెం బరులపై నిఘా పెంచారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బరులపై పోలీసులు మెరుపు దాడులు చేస్తున్నారు. కోడి పందాలను అడ్డుకోవాలని ఓ మహిళ కోర్టును ఆశ్రయించారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఆ ప్రకారం బరులను ధ్వంసం చేస్తున్నారు పోలీసులు.

పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పల్లెపల్లెన ప్రచారం చేస్తున్నారు పోలీసులు. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా బరులను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. పందాలు లేకపోతే అది పండగే కాదని నిర్వాహకులు బరి గీస్తున్నారు. ఎట్ట పరిస్థితుల్లో పందాలు జరగనివ్వమంటున్నారు పోలీసులు. ఓ వైపు పోలీసులు హెచ్చరిస్తోన్న సరే పందెం రాయుళ్లు మాత్రం తగ్గేదిలే అంటూ బరుల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు. ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు.కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు.ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు.సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమిషన్ తీసుకుంటారు.అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు.పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు.బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు.ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్ఠాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్లు వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది.నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయి.

# “తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరం చాలా ఉంది. ఒకప్పుడు రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో, నేడు 9వ స్థానానికి పడిపోవడం బాధాకరం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఏకతాటిగా కలిసి పోరాడుతున్నాయి. మనం ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడాలి” –సీఎం రేవంత్ రెడ్డి

**రేవంత్ ‘హైడ్రా’ ఆలోచన అభినందనీయం**

నాయకులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా, జాతీయ భావన ఉంటుందని మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా భారతీయతను వదులుకోకూడదని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. తన ఆత్మకథ ‘ఉనిక’ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు ప్రసంగించారు. శ్రీపాద రావు అప్పట్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషి చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని బీజేపీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని ఆడ్వాణీని సీనియర్ ఎన్టీఆర్ మెచ్చుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని చక్కగా తెరకెక్కించారన్నారు.

**యువత శక్తిని బయటకు తీయడం సవాలే**

ఇంకా మన దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని, దానికి పరిష్కారం చూపాలన్నారు. దేశ యువతలోని శ్రమ శక్తిని బయటకు తీయడమే ఇప్పటి నాయకులకు అసలైన సవాల్‌గా మారిందని చెప్పారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ‘హైడ్రా’ ఆలోచన మంచిదని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ.వేల కోట్ల విలువైన సంపద ఉందని, దాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.

**పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు..**

విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లే రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి జీవితంలో చైతన్యం లేకపోవడం వల్లే ప్రజాజీవితంలోకి వచ్చే వాళ్లు ఏదో ఒక పదవి కావాలని ఆశించి పార్టీలు మారుతున్నారని కామెంట్ చేశారు. అధికార, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో లోపాలు ఉంటే ప్రతిపక్షాలు ఎత్తిచూపాలన్నారు. అందుకే విపక్షానికి కూడా ఓ ఫ్లోర్ లీడర్ ఉన్నారని చెప్పారు. కానీ కాలక్రమంలో ఆ స్ఫూర్తిని కోల్పోయామన్నారు. శాసనసభలో అన్ని అంశాలపై చర్చ జరగాలన్నది తమ విధానమని చెప్పారు. అందుకే తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎప్పుడూ విపక్షాలను సభ నుంచి సస్పెండ్ చేయలేదన్నారు. తమిళనాడులో పార్టీ మధ్య విభేదాలు ఉన్నా.. రాష్ట్రం కోసం అంతా ఒక్కటవుతారన్నారు సీఎం రేవంత్. మనం కూడా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ఒక్కటిగా పని చేయాలని సూచించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ నేతలు ఇందుకు సహకరించాలని కోరారు.

**స్పోర్ట్స్ యూనివర్సిటీపై రేవంత్ కీలక ప్రకటన**

త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 35 ఏళ్ల విద్యార్థి దశ నుంచి సీఎం స్థాయి వరకు ఉన్న పెద్దలను కలవడానికి ఈ వేదిక ఉపయోగపడిందని అన్నారు. నేడు యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే విధంగా ఉన్నాయన్నారు. తాను సీఎం అయ్యాక యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించామని తెలిపారు. యూనివర్సిటీలకు తిరిగి పూర్వ వైభవం రావాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కారణమని అన్నారు. విద్యార్థి దశలో చైతన్యం లేకపోవడంతోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయని అన్నారు. విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి రాజకీయాలు లేకపోతే చైతన్యం కోల్పోతామని చెప్పారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం మైక్ ఇస్తారో ప్రధాన ప్రతిపక్ష నేతకు అంతే సమయం మైక్ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం అంటే పాలకపక్షం,ప్రతిపక్షం కలిసి ఉంటాయని స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో బీజేపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విషయాలు లేవనెత్తారని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేవారని అన్నారు. అసెంబ్లీ వాయిదా పడితే పాలక పక్షం, ప్రతిపక్షం చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకునే వాళ్లమన్నారు. తాను సీఎం అయ్యాక 13 నెలల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలనుసభలో నుంచి బహిష్కరించలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు కట్టారన్నారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని స్పష్టం చేశారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని చెప్పారు.హైదరాబాద్ విశ్వనగరంలా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు కావాలని చెప్పారు. హైదరాబాద్‌కు రీజినల్ రింగ్ రైల్ కావాలని మోదీనిఅడిగానని గుర్తుచేశారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీని తెలంగాణకు తీసుకు రావాలని తాము అనుకుంటున్నామన్నారు. “తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి. తెలంగాణకు ఏపీ,అమరావతితో పోటీ కాదు. తమిళనాడు,కర్ణాటకలో మెట్రో రైలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. తెలంగాణకు మెట్రో అనుమతులు కేంద్రం ఇవ్వాలి. సమస్య వస్తే తమిళనాడులో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటి అవుతాయి. తెలంగాణలో అదే సంప్రదాయం ఉండాలి. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. యూనివర్సిటీ నడవడానికి రూ. 600 కోట్ల కార్పస్ ఫండ్ పెట్టాము. సి.ఎస్.ఆర్ ఫండ్స్ తో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేస్తున్నాం. సౌత్ కొరియాకు 33 ఒలింపిక్ పతకాలు వచ్చాయి. స్పోర్ట్స్ యూనివర్సిటీ నుంచి సౌత్ కొరియాలో 16 పతకాలు వచ్చాయి” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



తిమ్మాజిపేట, జనవరి 12 : ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో రూ.3.45 కోట్లతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌కు ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు అభివృద్ధికి రానున్న ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా కృష్ణానీటిలో ప్రతిచుక్కను ఒడిసిపట్టి తాగునీటితోపాటు 12లక్షల ఎరకాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏం చేద్దాం?

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత కుటుంబాల సంఖ్య, రేషన్ కార్డుల అర్హులను పరిగణలోకి తీసుకుంటే మరికొంత మంది పెరగవచ్చు. సొంత ఇళ్లు ఉన్నావారు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు సర్వేయర్లు గుర్తించారు. పలు చోట్ల భవనాల ఫోటోలు తీసేందుకు దరఖాస్తులు నిరాకరించడంతో ఎలాగో సర్దిచెప్పి 3 రకాల ఫోటోలు తీసి వివరాలు నమోదు చేసుకున్నారు. మరికొంత మంది అద్దె ఇళ్లు అని లేదా అన్నదమ్ములకు సంబంధించిందని చెబుతూ ఫోటోలు దిగారు. ఆందోళనలో అర్హులు : అనర్హులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు. కొందరు అధికార పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొదట ఇల్లు లేనివారికే ప్రాధాన్యం ఇస్తామని చెబుతుండటంలతో వీరికి కొంత ఉపశమనం లభిస్తోంది.

## రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచింది



-మొదటిపేజీ తరువాయి

వానాకాలం గుండు సున్నా.. యాసంగికి ఎగవేతలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడం లేదని.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నోరు పెంచి అరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తానని చెప్పి 9 వేలు ఎగ్గొట్టి ఆరు వేలు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే రైతు భరోసా అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్లకు లాభం కలిగించేలా సర్కారు చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీలో మట్టిపనికి పోయేటోల్లకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి లేకుండా పోయిందని.. మెడమీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా అని అన్నారు. మట్టిపనికి పొయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనపడ్డ దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ అన్నాడని.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గుండాలతో కొట్టించుడు, చిల్లరగాల్లతో తిట్టించుడు మానుకోవాలని హితవు పలికారు. అడుగడుగునా దగాతో రైతుల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని అన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్లు గల్లల వేసుకోవడానికి ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్**

ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని పోలీసులే ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేట బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. హోం మంత్రి, ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్ల మీద దాడులు, బీఆర్‌ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం చేసి, అందుకు విరుద్ధంగా రేవంత్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని అన్నారు. మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు చుట్టే పోలీసుల్ని తిప్పడంతో రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని తెలిపారు. 23 శాతం క్రైం రేట్ పెరిగిందని.. మతకలహాలు కూడా పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాడుల సంస్కృతి మార్చుకుంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రపతి పాలన పెట్టి అయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## సంపాదకీయం

# ప్రతీకారం కోసమే ప్రమాణమా?

ఏ వ్యక్తి అయినా ముఖ్యమంత్రి పదవి చేపట్టేటప్పుడు రాగద్వేషాలు లేకుండా పరిపాలన చేస్తానని రాజ్యాంగం సాక్షిగా, దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అలానే చేశాడు. కానీ, ఈ ఒక్క సంవత్సరంలో తన తీరు చూస్తే పాలన లేదు కానీ, కేవలం పగ, ప్రతీకారం మాత్రమే కనిపిస్తున్నది. మొదట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా బురద జల్లడానికి ఒక కమిషన్ ఏర్పాటుచేశారు. ఆశ్చర్యకర విషయం ఏమంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బీజేపీ సిద్ధాంతకర్తను ఆ కమిషన్‌కు చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే విద్యుత్తు సమస్యను పరిష్కరించినందుకు కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ కమిషన్ చైర్మన్ మీడియా పబ్లిసిటీ కోసం బురదజల్లే ప్రయత్నం చేశారు. దీంతో సుప్రీంకోర్టు ఆయన తీరును తప్పుపడుతూ కమిషన్ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించింది. రేవంత్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు ఇది మొదటి చెంపపెట్టు. 2024లో ఇచ్చిన గ్యారెంటీలను పక్కనపెట్టి, చెప్పిన 420 హామీలను మరిచి కేవలం కేసులు, బెదిరింపులు, దాడులు, జైలు, ఇదే అజెండాపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల మెట్రో కు ఆర్థిక నష్టాలు వచ్చాయని దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ సీఎఫ్‌వో వ్యాఖ్యానిస్తే ఆయనను అరెస్టు చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు సీఎం రేవంత్ ఒక జాతీయ చానల్‌లో చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు సంబంధించి కీలక అంశాలు ఉన్నప్పుడు అసెంబ్లీలో చర్చించకుండా కీలక సమయాన్ని సినీ పరిశ్రమ, సినీ నటులను టార్గెట్ చేయడానికి ఉపయోగించారు. కొడంగల్ మహిళలపై అశ్లీల దాడులు, రైతులకు బేడీలు వేసి జైలుపాలు చేయడం, సామాజిక మాధ్యమా ల్లో ప్రభుత్వ వైఫల్యాలను విద్యుత్తు కోతలను ప్రశ్నిస్తున్న పౌరులపై అక్రమ కేసులు వేయ డం, ఒక్క సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేక కేసీఆర్ ప్రభు త్వం ఇచ్చిన ఉద్యోగాలకే ఫొటోలు దిగుతూ ప్రచారం చేసుకుంటున్నారని నిలదీసిన యువతపై లాఠీచార్జి చేయడం, పోలీస్ బెటాలియన్ల కుటుంబాలను రోడ్డుపైకి లాగడం, న్యాయం చేయాలనడిగిన వారిని ఉద్యోగం నుంచి తొలగించడం, ఇవన్నీ కూడా ప్రజలను ఇబ్బందులు పెట్టే పాలన కిందకే వస్తాయి. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఎప్పుడూ రేవంత్ అభద్రతాభావంతో వ్యక్తిగతంగా కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూనే ఉన్నాడు. రేవంత్ నోటి దురుసు కొండా సురేఖకు శాపంగా మారి జాతీయస్థాయిలో తీవ్ర విమర్శను ఎదుర్కొని అబాసుపాలైంది. ఆమె చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలకు గతంలో రేవంత్ బీజం వేసినవే అని సమాజంలోని పౌరులు వ్యాఖ్యానించారు. అయినా, రేవంత్ ఆగలేదు, నేరుగా సీఎం కార్యాలయం నుంచి కేటీఆర్ కుటుంబసభ్యుల విందులో మాజీ మంత్రి పాల్గొనకపోయినా, ఆయనపై కుట్ర చేయడానికి దాడిచేశారు. అది కూడా అట్టర్ ఫ్లాప్ అయింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నుంచి రేవంత్ ఒక అబద్ధాన్ని విస్తృతంగా ప్రచారం చేపించాడు, కేటీఆర్ రాజకీయాలు వదిలి అమెరికాకు పారిపోతాడని. కానీ, కేటీఆర్ రైతుల కోసం, కొడంగల్ గిరిజన మహిళల కోసం, ఆటో డ్రైవర్ల కోసం, బుల్డోజర్లతో కూల్చేసిన పేద, మధ్య తరగతి బాధితుల కోసం, బాధిత పోలీస్ బెటాలియన్ల కోసం, నేతన్నల కోసం విరామం లేకుండా పోరాడారు, పోరాడుతున్నారు కూడా. ఇది తట్టుకోలేని రేవంత్ ఎలాగైనా కేటీఆర్‌ను ఆపడానికే కుట్రపూరితంగా 'ఫార్ములా ఈ' కారు రేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు కంకణం కట్టుకున్నారు. కానీ, అసలు కేసు లేని విషయంలో ఇప్పుడు రేవంత్‌ను వెనుకేసుకోలేక సీనియర్ కాంగ్రెస్ మంత్రులు మౌనంగా ఉంటున్నారు. రేవంత్ చుట్టూ తిరిగే తొట్టి గ్యాంగ్ తన్లాడుతూ మీడియా ముందు జోకర్‌లు అవుతున్నారు. మంత్రిగా కేటీఆర్ చేసిన కృషి వల్లే అమెజాన్ సంస్థ అమెరికా బయట తన అతిపెద్ద కార్యాలయ క్యాంపస్‌ను తెలంగాణ రాష్ట్రంలో నిర్మించింది. ఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తెలంగాణలో పరిశ్రమను ఏర్పాటుచేసింది. ఇది కేటీఆర్ చేసిన ప్రయత్నాలతోనే కుదిరింది. 'కిటెక్స్' అనే అతిపెద్ద పిల్లల వస్త్రాల సంస్థ కేరళ నుంచి ఇతర రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలని ప్రకటించినప్పుడు, దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి, కేటీఆర్ హెలికాప్టర్ పంపించి ఆయనను తెలంగాణ రాష్ట్రానికి రప్పించి హుటాహుటిన వరంగల్‌లో పెట్టుబడి పెట్టే విధంగా అధికారిక ప్రకటన చేయించి, దానికి సంబంధించిన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ హెలికాప్టర్ ఎలా పంపించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసు వేస్తుందా ఏమిటి? 'ఫార్ములా ఈ' అనే ప్రయత్నం కేవలం ఒక రేసు కోసమే కాదు, తెలంగాణ రాష్ట్రాన్ని సుస్థిరాభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు గాను నాటి కేసీఆర్ ప్రభుత్వం నూతన విధానాలను అవలంబించింది. ఎలక్ట్రిక్ వెహికిల్స్ బీవైడీ లాంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం చేసుకున్నది. అమర్ రాజా బ్యాటరీ సంస్థ వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా సంస్థను కూడా హైదరాబాద్‌కు తీసుకురావాలనే దూరదృష్టితో 190 దేశాల్లో అభిమానులుండే ఫార్ములా ఈ రేసును మొట్టమొదటిసారి మన నగరంలో నిర్వహించింది. ఈ పోటీలకు అంతర్జాతీయ క్రీడాకారులు, వ్యాపారవేత్తలు, సినీ తారలు, క్రీడాభిమానులు, ఆఖరికి బీజేపీ నుంచి కేంద్ర మం త్రులు కూడా హాజరై తిలకించారు. పగతో, పచ్చకామర్లతో ఉన్న రేవంత్ మెప్పు పొందడానికి కొందరు అధికారులు ఇందులో పెద్ద కుంభకోణం జరిగిందని చెవులు కొరికేసరికి రేవంత్ ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. అందుకే, కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నాడు. అంతేకాదు, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కేసు వేసే దిశగా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి చిక్కులు ఉండవద్దని గవర్నర్ ఆమోదం కోసం అర్జీ పెట్టుకున్నాడు. అది ఆలస్యమవుతున్న సమయంలో ఢిల్లీకి వెళ్లి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కూడా కలిశారు. ఆ తర్వాత 24 గంటల్లోపే ఏం అద్భుతం జరిగిందో కానీ, నెల నుంచి కదలని గవర్నర్ ఆమోదం వెంటనే వచ్చేసింది. ఆ తర్వాత హుటాహుటిన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆ తర్వాత 24 గంటల్లోనే కేంద్ర విచారణ సంస్థ ఈడీ కూడా రంగంలోకి దిగింది. రేవంత్ తన సొంత తమ్ముడి కంపెనీతో అమెరికాలో వెయ్యి కోట్ల ఒప్పందం చేసుకుంటే విచారణ లేదు, రేవంత్ తన సొంత బావమరిది కంపెనీకి కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద రూ.1,137 కోట్ల కాంట్రాక్టు ఇస్తే విచారణ లేదు, రేవంత్ తన అల్లుడి కోసం మెడికవర్ మ్యాక్స్‌బీన్ ఫార్మా కంపెనీలను ప్రమోట్ చేసినా విచారణ లేదు, రేవంత్ వాడిన ల్యాండ్ క్రూజర్ కోట్ల రూపాయల విలువ గల టీఎస్ 07 ఎఫ్ఎఫ్ 0009 వాహనం ఏ కంపెనీకి చెందిందో ఆ కంపెనీకి వందల కోట్ల కాంట్రాక్టులు దక్కడం, దానికి రేవంత్‌కు సంబంధం ఏమిటో విచారణ లేదు. కానీ, హైదరాబాద్ నగరానికి ప్రపంచ స్థాయిలో మంచి పేరు తెచ్చిపెట్టిన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కేటీఆర్‌ను నేరస్థుడిగా చిత్రీకరిస్తున్నారు. కేటీఆర్ ఖుల్లంఖుల్లా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తానే తీసుకున్నట్టు బహిరంగంగా మీడియా ముందు, అసెంబ్లీ సాక్షిగా కూడా ప్రకటించారు. చర్చకు సిద్ధమని ఆహ్వానించారు. కానీ, రేవంత్ ధైర్యం చేయలేకపోయాడు. మొదట డబ్బు ఎక్కడుందో అని ప్రచారం మొదలుపెట్టి, ఆ తర్వాత అవినీతి అని తిప్పి, ఇప్పుడు అవినీతి నిరూపించలేక నియమ నిబంధనల బేఖాతరు అని ప్రచారం చేసి, ఆఖరికి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాడికి వచ్చారు. గొప్పగా పని చేసినందుకు ఒక మంత్రిని జైలులో పెడితే రానున్న తరాల్లో తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి. ఈ విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషిచేయడానికి రాజకీయ నాయకులు భయపడతారు. ప్రభుత్వాలు మారిన తర్వాత కక్షపూరితంగా కేసులను సృష్టించి జైల్లో వేస్తే ఒక కొత్త ధోరణికి తెరలేపినట్టు అవుతుంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు చూశారు. రేవంత్ నోట్ల సంచితో అడ్డంగా దొరికినప్పుడు ఆయన కాంగ్రెస్ నాయకుడు కాదు, కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి డబ్బులతో రేవంత్ దొరికితే దాన్ని టార్గెట్ చేసినట్టు చూడలేం. అదే, కాంగ్రెస్ నాయకులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎన్నో వ్యాపారాలు ఉన్న వివేక్, దామోదర రాజనర్సింహ, ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడిని కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ టార్గెట్ చేయలేదు. ఏ నాడూ గీత దాటి సోనియా గాంధీని విమర్శించలేదు. కానీ, రేవంత్ అన్ని హద్దులు మీరాడు. వ్యక్తిగత దూషణ చేశాడు, ఇప్పటికీ అసభ్యకరంగా చేస్తూనే ఉన్నాడు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే సీతక్క నియోజకవర్గాన్ని జిల్లాను చేస్తూ కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భట్టి నియోజకవర్గాన్ని దళితబంధు మోడల్ నియోజకవర్గంగా తీసుకొని సంక్షేమ పథకాన్ని అందించారు. అందరికీ తెలియని విషయం ఏమంటే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రేవంత్ కుటుంబ సభ్యులకు చెందిన భూపాల్ ఇన్‌ఫ్రా లాంటి కంపెనీలకు కోట్ల రూపాయల ప్రభుత్వ కాంట్రాక్టులు కూడా దక్కాయి.

# రిజర్వేషన్లతో కొందరికే లబ్ధి

కులగణన ఎందుకు? ఇదేం పిచ్చి ప్రశ్న. దేశ జనాభాలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ కులాల వారు ఎంతమంది ఉన్నారో తెలుసుకోవడానికి. తెలుసుకొని రాజకీయ పార్టీలు ఆయా కులాల ఓట్లు సంపాదించడానికి ప్రణాళికలు వేసుకోవచ్చును. అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. తర్వాత రాజకీయ సింహాసనాలు అధిష్ఠించవచ్చు. అనంతరం వాటిని సుస్థిరం చేసుకునేందుకు కూడా కులగణన పనికొస్తుంది. సుమారు దశాబ్దం కిందటి సినిమా ఇప్పుడు గుర్తుకువస్తున్నది. అందులో హీరో గ్రహాంతరవాసి. భూమ్మీదకి వచ్చి అప్పుడే పుట్టిన పిల్లల్ని రెండు కాళ్లు పట్టి పైకెత్తి, వారి శరీరంపై ఏమైనా కుల, మత చిహ్నాలు ఉన్నాయేమోనని చూస్తాడు. ఏమీ కనపడవు. మరి కులాలు ఎక్కడినుంచి వస్తున్నాయో ఎంత అలోచించినా అతడికి అర్థం కాదు. మనకూ అర్థం కాదు. సినిమాను వదిలి వాస్తవానికి వద్దాం. పుట్టిన పిల్లవాడికి నాలుగైదు సంవత్సరాలు వచ్చాక తల్లిదండ్రులు బడిలో చేరుస్తారు. అప్పుడు వారి కులానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో చేరుస్తుంటారు. జీవితంలో మొదటిసారి పిల్లవాడికి తాను ఎస్టీ, ఎస్సీ లేక బీసీనని, తాను సంఘంలో వెనుకబడిన వాడినని తెలుస్తుంది. ఇది అవసరమా? పిల్లవాడు పెరిగి పై క్లాసుకు వస్తాడు. స్కాలర్‌షిప్ పరీక్ష రాస్తాడు. ఓసీ పిల్లవాడికన్నా తక్కువ మార్కులు వచ్చినా స్కాలర్‌షిప్ వస్తుంది. మొదటిసారి తన కులం పేరు పనికి వచ్చింది. ఓసీ విద్యార్థికి కారణం తెలిసి మనసు చివుక్కుమంటుంది. స్కాలర్‌షిప్ మాత్రమే కాదు.. సీట్ల విషయంలోనూ ఇదే జరుగుతుంది. ఉద్యోగాల్లోకి వచ్చాక మళ్లీ అక్కడా ఇదే తంతు. గరిష్ఠ వయసు, ప్రమోషన్ల విషయంలోనూ ఇదే రిజర్వేషన్ వర్తిస్తుంది. నిజానికి ఇవన్నీ రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులకు అవరోధాలే కదా! ఆదిమ జాతులు, దళిత కులాలు శతాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురికావడంతో రాజ్యాంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించి పైకి తేవాలని యోచించారు. అది కూడా పదేండ్లు మాత్రమే కల్పించాలని రాశారు. దేశంలో అలా రిజర్వేషన్లు మొదలయ్యాయి. రిజర్వేషన్లు అప్పుడు, ఇప్పుడూ వివాదాస్పదమే. మండల కమిషన్ రాక తర్వాత బీసీ కులాలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఇవి క్రమంగా



పెరుగుతున్నాయి తప్పితే తగ్గడం లేదు. ఇప్పుడు ప్రతి సామాజిక వర్గమూ తాము వెనుకబడ్డామంటే, తాము వెనుకబడ్డామని పోటీ పడుతున్నాయి. రిజర్వేషన్లకు రాజ్యాంగంలో పెట్టిన గడువు ముగిసినా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు వాటిని పొడిగించుకుంటూ పోతున్నారు. దీంతో రంగంలోకి దిగిన సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వల్ల ఒకసారి లాభపడిన వారు మళ్లీ లాభపడకూడదనే ఉద్దేశంతో క్రీమీలేయర్‌ను తీసుకొచ్చింది. తర్వాత అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని చెప్పినా, రాజకీయ నాయకులు దానినీ లెక్క చేయడం లేదు. రాజ్యాంగ సవరణలతో ముందుకొస్తూనే ఉన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల ప్రతి క్యాటగిరీలో, ప్రతి సామాజికవర్గంలో కొందరే లబ్ధి పొందుతున్నారు. వారు మళ్లీ మళ్లీ లాభపడుతుండటంతో సమాజంలో వివాదాలు, విరోధాలు పెరిగాయి. ఎస్టీల్లో లంబాడాలు బాగా లాభం పొందుతున్నారని కోయలు మొదలగు తెగల వాళ్లు ఆరోపిస్తున్నారు. అలాగే, ఎస్సీలలో మాదిగలు ఉప రిజర్వేషన్ కోసం పోరాడుతున్నారు. మణిపూర్ సమస్యకు ప్రధాన కారణం కూడా ఈ రిజర్వేషన్లే. ఎస్టీ రిజర్వేషన్ కావాలని మైతేయి తెగవారు కోర్టుకెళ్లడం, వారు ఇప్పటికే చాలా పొందుతున్నారని, కాబట్టి వారికి రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని కుకీలు వాదిస్తున్నారు. ఈ రిజర్వేషన్లతో దేశం, సమాజం ఇలాగే నడవాలంటే, మనకు ఎన్ఎంఎంఎస్, నీట్, జేఈఈ, గేట్, క్యాట్ మొదలైన ఏ పరీక్షలూ ఇక అవసరం లేదు. కోచింగ్ సెంటర్లు అసలే అక్కర్లేదు. చక్కగా జనాభా లెక్కల్లో కులగణన పూర్తిచేసుకుని ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ కులాల నిష్పత్తులు తయారుచేసుకుంటే చాలు. దాని ప్రకారం అన్ని ప్రొఫెషనల్ కోర్సుల్లో సీట్లు ఇచ్చుకోవచ్చు. ఉద్యోగ నియామకాలు జరుపుకోవచ్చు. చదువుకైనా, పనికి, ఉద్యోగానికైనా ఆ వ్యక్తి ఆసక్తి, పనిలో నేర్పరితనం, క్వాలిఫికేషన్స్, అనుభవం, ఆరోగ్యం మొదలైనవి మాత్రమే కొలమానాలు కావాలి. సమాజంలో పెద్దలు, విద్యార్థులు, ఓటర్లు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందరూ ఆలోచించదగిన విషయం ఇది.

## విపక్షాలను వేధించడంలో

# దొందూ దొందే!

ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి వేధించడంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఒకే గూటికి చెందిన పక్షులు. ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయడంలో ఈ రెండు పార్టీలు ఒకేరకంగా వ్యవహరిస్తున్నాయి. బాహ్య ప్రపంచానికి కాంగ్రెస్, బీజేపీలు ప్రత్యర్థులుగా కన్పిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీల మధ్య రహస్య బంధం ఉన్నదన్నది మాత్రం 'ఫార్ములా ఈ' రేస్ కేసుతో సంపూర్ణంగా బట్టబయలైంది. ఇన్ని రోజులు ఉప్పు, నిప్పులా ఉన్నట్టు నటించి దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి, బీజేపీ నేతలు 'ఫార్ములా-ఈ' రేస్ కేసుతో వారి మధ్య ఉన్న చీకటి బంధం బయటపడింది. ఢిల్లీలో బీజేపీకి రేవంత్ రెడ్డి ఏ-టీంగా వ్యవహరిస్తుంటే.. తెలంగాణ బీజేపీ కాంగ్రెస్‌కు బీ-టీంగా వ్యవహరిస్తున్నది. ఇలా పరస్పర ఒప్పందంతో ఈ రెండు పార్టీలు ప్రతిపక్షాలపై రాజకీయ ప్రతీకార చర్యలకు దిగుతున్నాయి. అక్రమ కేసులతో ఇబ్బందుల పాలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలోని అధికారంలో ఉన్న బీజేపీ వాషింగ్ పౌడర్ నిర్మా స్కీమ్‌తో విపక్షాలను కంట్రోల్‌లో పెట్టుకుంటున్నది. తమకు కొరుకుడు పడని నేతలను సామ దాన భేద దండోపాయాలతో లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నది. బీజేపీ ఒత్తిడికి తల వంచని వారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి, దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏసీబీతో విపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్న బీజేపీ.. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులు, ప్రజాస్వామ్య వాదులపై చీటికిమాటికి కేసులు పెడుతూ జైల్లో వేస్తున్నది. కాషాయ పార్టీ బాటలోనే ఇప్పుడు రేవంత్‌రెడ్డి నడుస్తూ కాంగ్రెస్ చట్టవ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేసేందుకు గాను వేయని ఎత్తులు లేవు. అందులో భాగంగానే అటు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రకరకాలుగా పన్నాగాలు పన్నుతూనే ఉంటాయి. అయితే పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన ఈ పార్టీలు ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఆ సిద్ధాంతాలను మరిచిపోయి 'నాకు నువ్వు, నీకు నేను' అన్నట్టుగా చెలిమి చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో విపక్షాలపై దర్యాప్తు సంస్థలతో కేసులు పెట్టి వేధించడంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ దొందూ దొందే అని నిరూపించుకున్నాయి. దేశంలో తమను వ్యతిరేకించే చిన్న పార్టీలను రాజకీయంగా బతికి బట్టకుండా చేసి అవి కోలుకోకుండా దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అయితే, దశాబ్దకాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు విచారణ సంస్థల కంటే ముందే దర్యాప్తులోని కీలక అంశాలు మీడియాకు లీక్ చేస్తున్నారు. కేసు బలహీనమవుతున్న ప్రతి సందర్భంలో విచారణ సంస్థల దగ్గర ఉండాల్సిన సమాచారం లీక్ చేస్తున్నారు. గతంలో ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ విచారణకు ముందే బీజేపీ



వీడియో విడుదల చేసింది. కేజ్రీవాల్, సిసోడియా అరెస్టవుతారని కాషాయ నేతలు ముందే చెప్పారు. తెలంగాణలో కూడా కవిత అరెస్టవుతారని ఈడీ అధికారుల కంటే ముందే బండి సంజయ్ చెప్పారు. బీజేపీ నేతలు ఏ అంశాలైతే లేవనెత్తారో, ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు తమ విచారణలో అవే అంశాలను బయటపెట్టడం గమనార్హం. విపక్ష నేతలను అరెస్ట్ చేసి నెలల తరబడి జైల్లో పెట్టి పెట్టి ఆనందించారు. తాజాగా 'ఫార్ములా ఈ' రేస్ కేసులో కూడా అధికార పార్టీ నేతలు కేసును ప్రభావితం చేసేలా ప్రకటనలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బలహీనమైన కేసును క్లిష్టంగా మార్చేందుకు అనూహ్యంగా ఎలక్టోరల్ బాండ్స్ అంశాన్ని ముందుకు తెచ్చారు. కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ మంత్రులు, నేతలు పోటీలుపడి మరీ తీర్పులు చెప్పేస్తున్నారు. అసలు 'ఫార్ములా ఈ' రేస్ కేసుకు, ఎలక్టోరల్ బాండ్స్‌కు సంబంధం లేదు. అయినా కేసును మరింత జఠిలం చేసేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప ఇది మరోటి కాదు. 'ఫార్ములా ఈ' రేస్ కేసులో ఏదో జరిగిందని, కేటీఆర్‌కు ఏదో ప్రయోజనం చేకూరిందని కోర్టును నమ్మించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తునారు. కాంగ్రెస్ పార్టీ ఎంత కక్షతో ఉన్నదంటే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ వేస్తారని తెలిసి ముందే తెలంగాణ ప్రభుత్వం కేవియెట్ పిటిషన్ వేసింది. నిజంగానే ఫార్ములా ఈ కేసులో క్విడ్ ప్రో కో జరిగి ఉంటే బాధితుడి కంటే ముందే ప్రభుత్వం కేవియెట్ పిటిషన్ వేయాల్సిన అవసరం లేదు. తప్పు జరిగితే సుప్రీం కోర్టు కూడా న్యాయం చెప్తుంది. అయితే అంతకంటే ముందే కేటీఆర్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని కేవియెట్ వేసినట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ ప్రతీకార చర్యలు రాజ్యాంగ ఉనికిని దెబ్బతీస్తాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేసేందుకు గాను వేయని ఎత్తులు లేవు. అందులో భాగంగానే అటు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రకరకాలుగా పన్నాగాలు పన్నుతూనే ఉంటాయి. అయితే పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన ఈ పార్టీలు ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఆ సిద్ధాంతాలను మరిచిపోయి 'నాకు నువ్వు, నీకు నేను' అన్నట్టుగా చెలిమి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కేంద్రంలోని బీజేపీకి తెలంగాణ ముఖ్యమంత్రి చాటుగా సహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఆయన ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులను కలుస్తారనే విషయం తెలిసిందే. అయితే జాతీయ పార్టీలు ఎన్నిరకాల కుయుక్తులు చేసినా ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేయడం అసాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిది.

# రాజ్యాంగ ఫలాలు అందకుండా కుట్ర





## జనక్ ప్రసాద్ ,చైర్మన్
## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డు సలహా మండలి.
## సమాజ మార్పుకు,పూలే, అంబేద్కర్ లే దిక్సూచి
## హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్,

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** భారతదేశ దశ దిశను మార్చిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ పలాలు అందకుండా పాలకులు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డు సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డ్ సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, బి జనక్ ప్రసాద్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు తో కలిసి, విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పరిపుష్టిగా పరిపూర్ణంగా ఉండడం వల్లనే దేశంలో అంతర్ యుద్ధాలు జరగకుండా ఉన్నాయని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమే లేకుంటే అంతర్యుద్ధాలు వచ్చేవని ఈ సందర్భంగా వెల్లడించారు, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ జనవరి 26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిరావు పూలే లను ఆదర్శంగా తీసుకొని పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు, గొప్ప కార్యక్రమం అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, బత్తుల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల క్రిష్టయ్య, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు కన్నం తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మీపతి గౌడ్,జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు రామస్వామి న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జనగామ తిరుపతి,, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, జిల్లా కో కన్వీనర్లు దుబాసి బొందయ్య గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుస్, పెగడపల్లి నారాయణ, పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్, జిల్లా నాయకులు పొనుగంటి రాజనర్సు రామగిరి రమేష్,, జూలమోహన్, రవి వర్మ, పాలకుర్తి మండల అధ్యక్షులు ముల్కాల అశోక్, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొండ్ర దాస్, కలువల మహేందర్ పెద్దెల్లి రామస్వామి,, మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, నాయకులు కనుకుంట్ల నారాయణ, ఆసర్ల సదానందం పెద్దెల్లి రామస్వామి,, రాజు నరసయ్య, కనకపాల్, ప్రసాద్, వేల్పుల రవీందర్, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


**జనక్ ప్రసాద్ కు, గొర్రె రమేష్ కు సన్మానం :** పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన జనక్ ప్రసాద్, గొర్రె రమేష్ ను కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు

# వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నియోజకవర్గం మూడవ డివిజన్ జంగాలపల్లి గ్రామంలో ఆదివారం హనుమాన్ సాయి డెవలపర్స్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటూరి శ్రావణ్ చార్యులు ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవమును జరిపించారు. పూజ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు ఆచార్యులు భరద్వాజ్ ఆచార్యులు అభిలాష్ ఆచార్యులు వంశీ ఆచార్యులు విష్ణు ఆచార్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పూజ కార్యక్రమంలో కంకణాల ముకుందర్ రెడ్డి శ్రీదేవి చందువట్ల రాజిరెడ్డి సరిత కొంతం సంతోష్ కుమార్ శ్రావణి శ్రీకాంత్ మమత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, సిద్ధ శంకర్, గోశిక శ్రీనివాస్ ధర్మాజీ లక్ష్మణ్ బరిగల సదానందం రాంపల్లి శ్రీనివాస్ భోగి నారాయణ, మేకల నారాయణ నరివేని రంగారావు అశోకరావు సాగి కిషన్రావు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మాజీమంత్రి మాతంగి నరసయ్య స్మారకార్థం ముగ్గుల పోటీలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** మాతంగి సునీత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 46వ డివిజన్ లోని మాతంగి కుటీర పరిశ్రమ మైదానంలో మాతంగి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులతో మైదానాన్ని ముస్తాబించారు

**ఈ సందర్భంగా మాతంగి సునీత మాట్లాడుతూ...** మన పుట్టిన ఊరును మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం అనేది చాలా ముఖ్యం,మనసాంప్రదాయాలు కాపాడాలి మన పిల్లలకు, నేటి తరానికి మనపండుగలు,వాటి గొప్పతనాన్ని వివరించాలని అన్నారు .పాల్గొన్న ప్రతి మహిళలకు ఔత్సాహిక బహుమతులు మరియు మొదటి బహుమతి గా సరోజన,ద్వితీయ బహుమతి అనూష , తృతీయ బహుమతి నల్లాల జ్యోతి, అనంతరం ముఖ్య అతిథులు మాతంగి సునీత కు ఘనంగా సన్మానం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి రేణుక ,దుబ్బాకోటేష్ ,రగుపతి , నెరేల రాజు ,రాజేశం రాస మల్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందునికి ఘన నివాళులు



**అగ్నిధారన్యూస్ కరీంనగర్ జిల్లా :** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా టిఎల్ఎఫ్ టిపిటిఎఫ్ కరీంనగర్ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య మాట్లాడుతూ... వివేకానంద దేశానికి చేసిన సేవలను కొనియాడారు, అతను యువతకు ఇచ్చిన ఆశయాలు గుర్తు చేశారు. ప్రపంచం లో భారత దేశ ఔన్నాత్యాన్ని చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని యువత వివేకానంద అక్క ఆశయాలను వెలికిపుచ్చుకొని ఆయన బాటలో పయనించాలని విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు వారి స్ఫూర్తి ని వెలికి పుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు పెద్దిరాజు సత్యనారాయణ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్తోజు సదానంద చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని రాజు, జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అశోక్, నగర ప్రధాన కార్యదర్శి మధుకర్, జిల్లా నాయకులు శ్రీకాంత్ ప్రైవేట్ ఉపాధ్యాయ అధ్యాపకులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద162 వ జయంతి వేడుకలు



**అగ్నిధారన్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ /గోదావరిఖని :** స్వామి వివేకానంద162 జయంతిని పురస్కరించుకొని 8వకాలనీలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన శివాజీ యూత్ నాయకులు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రమంచా శ్రావణ్ కుమార్,ఏబీవీపీ సీనియర్ కార్యకర్త అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ...భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తాపసి,తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేసిన ఋషి అనిఅణువణువున దేశభక్తిని, ధార్మిక శక్తిని చాటిన దేవర్షి, యువతకు మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విక్కీ , శివ నవీన్ , ఈశ్వర్ నాయక్ ,అనిల్ కుమార్ ,అరుణ్ ప్రసాద్, కిరణ్ సాయికుమార్ ,అనిల్ ,మహేష్ ,శివకుమార్ ,సిద్దు , క్రాంతి, లక్ష్మణ్ ,జశ్వంత్ , రోషన్ వినయ్, చిరంజీవి రవి కుమార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్మరణ సభలో పుస్తకాల ఆవిష్కరణ.



## ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి.

**అగ్నిధారన్యూస్,( రామగుండం) :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం కోరుట్ల తాసిల్దార్ ఇట్యాల వెంకట కిషన్ తండ్రి ఇట్యాల వెంకటయ్య సంస్మరణ సభలో ఇట్యాల వెంకట కిషన్ తండ్రి స్మారకార్థం రాసిన పుస్తకాలు " గ్రామ చరిత్ర" మరియు"ధరణి", " నీ కొనసాగింపుగా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, లక్ష్మణ్, మధుసూదన్ రావు, దయా నర్సింగ్ తో పాటు కళాకారులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కే.స్వామి మాట్లాడుతూ ఇట్యాల వెంకటయ్య కనగర్తి లో కమ్యూనిస్ట్ పార్టీ లో ఉంటూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నాయకుడు అని ఆయన అన్నారు. వెంకటయ్య కుమారుడు వెంకట కిషన్ కోరుట్ల తాహిసిల్దర్ గా ఉద్యోగం చేస్తూ,తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన స్మారకార్థం రెండు పుస్తకాలు రాసి తన స్వగ్రామం కనగర్తి లో జరిగిన వారి తండ్రి సంస్మరణ సభలో ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రణాళిక సమీక్ష సమావేశం



## పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ప్రకారంగా ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇడ్లు మొదలగు పథకాల అమలు ప్రణాళిక సమీక్ష – నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ం% రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం నీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు మంజూరు మొదలు ప్రజా ఆకర్షణీయమైన పథకాలు పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాలలో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఫలాలు పొందే విధంగా గౌరవ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలతో పెద్దపల్లి జిల్లాలో ఈ సంక్షేమ పథకాలు అమలు చేపట్టబోతున్నాం అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ , ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాలరావు ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యురాలికి అండగా.. శ్రీ సీతారామ సేవా సమితి



## – బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకుల పంపిణీ.

**అగ్ని ధార న్యూస్,(రామగుండం) :** కట్టుకున్న భర్తను కోల్పోయి... ముగ్గురు చంటి పిల్లలతో పుట్టెడు కష్టాల్లో ఉన్న ఓ అభాగ్యురాలికి శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. బియ్యం, నిత్యవసర సరుకులు అందించి తామున్నామని భరోసా కల్పించింది. రామగుండం మజీద్ కార్నర్ కు చెందిన పల్లపు సునీత భర్త అకాల మృతితో కష్టాల పాలైంది. ముగ్గురు చంటి పిల్లలు, అచేతన స్థితిలో ఉన్న అత్తను పోషించుకోవడం కోసం పలు ఇళ్లల్లో పాచి పని చేస్తూ ఇంటిని నెట్టుకొస్తుంది. కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులకు తోడు ఆకలితో అలమటిస్తున్నారన్న విషయం తెలుసుకున్న రామగుండం ఎన్టిపిసి కి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి మానవతా దృక్పథంతో ఆదివారం నాడు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నిరుపేద మహిళ సునీతకు బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ చేయూతకు సహకరించిన తమ సంస్థ సభ్యులకు అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న సునీతను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా గుంతలు..! పట్టించుకోని అధికారులు...!!







**-మానేరు బ్రిడ్జిపై ప్రాణాంతకంగా మారిన గుంతలు.**

**-వాహనదారులకు ప్రాణాంతకంగా మారిన మానేరు బ్రిడ్జి.**

**- పెద్ద పెద్ద గుంతలు - అర చేతిలో ప్రయాణికుల ప్రాణాలు.**

**-తెలియనట్టు చోద్యం చూస్తున్న అధికారులు.**

**అగ్నిధారన్యూస్ మంథని :** నిత్యం రద్దీగా ఉండి ప్రతి రోజు వందల సంఖ్యలో భారీ వాహనాలు రవాణా జరిగే ఈ మానెరు బ్రిడ్జి వాహన దారులకు ప్రాణాంతకంగా మారింది. రెండు ( పెద్దపల్లి- జయశంకర్ భూపాలపల్లి) జిల్లాలను కలిపే రోడ్డు మార్గం మాజీ ప్రధాని , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పి.వి. నరసింహా రావు 1971 లో అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న అడవిసోమనపల్లి గ్రామం వద్ద ఈ మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రారంభం చేశారు.దాదాపుగా ఈ బ్రిడ్జి ప్రారంభమై 54 సంవత్సరాలు గడిచి పోయిన , అతి భారీ వాహనాలు వెళితే కూలిపోయే దశలో ఉన్న ఈ వాగుపై నూతన అంతేనా నిర్మాణానికి సంబంధిత అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపక అప్పటి బ్రిడ్జి నే మరమ్మత్తులు చేసి రోడ్డు , భవనాల శాఖ అధికారులు చేతులు దులిపేసుకుంటున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.

**వందల సంఖ్యలో భారీ వాహనాల రవాణా :** అటు రామగుండం , గోదావరిఖని వైపు నుండి ఇటు పెద్దపల్లి నుండి కానీ జయశంకర్ భూపాల పల్లి జిల్లా లోని మలహర్ రావు, కాటారం సబ్ డివిజన్ మరియు ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే వాహన దారులకు , ప్రయాణికులకు గాని జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రం నుండి మంథని మండల కేంద్రం మీదుగా రామగుండం వైపు కానీ , పెద్దపల్లి జిల్లా , కరీంనగర్ వెళ్లే ప్రయాణికులకు వాహన దారులకు ఈ ప్రమాదపు అంచులో ఉన్న అడవి సోమన పల్లి మానేరు వాగు బ్రిడ్జి మీదుగా వెళ్ళాలి. నిత్యం అన్నారం , మేడిగడ్డ బ్యారేజిల వద్ద ఉన్న ఇసుక క్వారీల నుండి ఇసుక లోడులతో వెళ్లే వందలాది లారీలు , భారీ వాహనాలు , భూపాల పల్లి జిల్లా కేంద్రం నుండి గోదావరిఖని వైపు బొగ్గు రవాణా జరిగే ట్రిప్పర్ల సైతం ఈ మార్గం ద్వారానే వెళ్ళాలి.

**పెద్ద పెద్ద గుంతలు - గాలిలో ప్రయాణికుల ప్రాణాలు :** ఇంత పెద్ద మొత్తంలో రవాణా జరిగే ఈ మార్గం పై చిన్న వాహనాల ద్వారా గమ్యానికి చేరుకునే ప్రయాణికులు ఈ మానేరు బ్రిడ్జి పై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు చూస్తూ ప్రయాణించే కారు , ఆటో, ద్విచక్ర వాహనం దారులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్తున్నారు. ఈ అడవి సోమన్ పల్లి మానేరు వాగుపై మరొక నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎప్పుడు మోక్షం కలుగుతుందో.

**గుంతలు కనపడే విధంగా సూచిక ఏర్పాటు :** అటుగా వచ్చిపోయి ప్రయాణికులు ఈ బ్రిడ్జిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలలో పడి ప్రమాదాల బారిన పడి, ప్రాణ నష్టం కలుగకుండా ఉండేందుకు సోమవారం అగ్నిధార న్యూస్ మంథని ఆర్సి ఇంఛార్జి చిలివేరు సందీప్ , తన అన్నయ్య కుమారుడు చిలివేరి అనిల్ లు కలిసి మానేరు బ్రిడ్జి పై గుంతలు ఉన్నవని ప్రయాణికులకు తెలిసే విధంగా రోడ్డు భద్రత సూచికల ఏర్పాటు చేయటం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టనట్లయితే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

## బిజెపి పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** వివేక నంద స్వామి జయంతి సందర్భంగా రామగుండం బిజెపి పార్టీ ఆద్వర్యంలో మార్కండేయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో వివేకనంద జయంతి వేడుకల్ని నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం బిజెపి పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచదేశాలలోని పలు వేదికలపై ఎలుగెత్తి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకనందుడు అని,అంతటి మహోన్నత వ్యక్తి జన్మదినాన్ని భారతీయులంతా ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడంజరుగుతుందన్నారు..ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలుగా ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి,అతని వాగ్దాటికి ముగ్దులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అని ,ఎంతో మంది స్వామి వివేకానందుడికి శిష్యులయ్యారన్నారు..దేశం అభివృద్ధి చెందాలంటే అది యువత వల్లే సాద్యం అవుతుందని,వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి యువత కృషి చెయ్యాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణ,మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమన్న,మిట్టపల్లి సతీష్,నర్సన్న,నరసింహ రెడ్డి, రవి , సత్యనారాయణ,ప్రవీణ్,ఆకాశ్ గౌడ్,రాకేష్, శ్రీనివాస్, పద్మ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని రాజకీయాలకు నిదర్శనం డాక్టర్ మందా జగన్నాథం

**ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి**

**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా మచ్చలేని రాజకీయాలు సల్పిన డాక్టర్ మందా జగన్నాథం భౌతికం గా మననుండి దూరమవ్వడం దురదృష్టకరమని మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆది వారం సాయంత్రం తుదిశ్వాస విడిచిన ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకొంటున్నాను డాక్టర్ మందా మృతిపట్ల కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నం.

## ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్లకు ప్రొసిడింగ్ అందజేత



**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రము లో శ్రీ అంబా రామ లింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సి సి రోడ్లకు మరియు యు జి డి పనులకు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సి డబ్లు సి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి తో శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులకు ప్రొసిడింగ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో అర్,పి, ల్ సీజన్ 3 క్రికెట్ పోటీలు ప్రారంభం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం రాంపురం గ్రామంలో ఆర్ పి ఎల్ సీజన్ 3 క్రికెట్ పోటీలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, మరియు శతాబ్ది టౌన్ షిప్ ఛైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేంకటేశ్వర స్వామి దేవాలయం ఛైర్మెన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు డ్రస్సులను క్రికెట్ కిట్లను అందించి పోటీలను,ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నైముద్దీన్, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, గ్రామ మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ, ముక్తాల నరసింహులు, శ్రవణ్ కుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల నాయకుడు కాకి శివ,సామి గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఎన్నో ఏండ్ల కళ ఫలించిన వేళా**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మార్కండేయ పంప్ హౌస్ ను పూర్తి చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపిన మన నాగర్ కర్నూల్ ముద్దుబిడ్డ డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అట్టహాసంగా మార్కండేయ పంప్ హౌస్ ను ప్రారంభించి రైతులకు అంకితం చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 76.61 కోట్ల రూపాయలతో 7310 ఎకరాల ఆయకట్టు కు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో స్టార్ట్ చేసిన ఈ పంప్ హౌస్ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉండిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పట్టు బట్టి రైతులకు అందించాల్సిన పరిహారం ఇప్పించి, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, తరచుగా ఆఫీసర్ లతో మాట్లాడి దగ్గర ఉండి పూర్తి చేయించి ఎట్టకేలకు ఈ రోజు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రివర్యులు జూపల్లి కృష్ణా రావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపి డా. మల్లు రవి ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి,శాసన మండలి సభ్యుడు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, నాగర్ కర్నూల్ మార్కెట్ చైర్మన్ రమణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చైర్మన్ కౌన్సిలర్ కు సన్మానం



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపాలిటీని గత 5 సంవత్సరంలలో జరిగిన అభివృద్ధి మరి ఎన్నడూ జగలేదు, అని మరి ముఖ్యంగా 11వ వార్డు లోని మురికి కాలువలు చాలా అస్తవ్యస్తంగా ఉండేవి,అని వాటిని గమనించి మాకు కాలని వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ కొత్త సీసీ డ్రైనేజీలను కట్టించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించి, అదేవిధంగా పందుల, కుక్కల బెడద లేకుండా చేయించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కి కాలని రోడ్లు వర్షం పడితే చిన్నపాటి చెరువులను తలపించేలా ఉండేవి దానిని గమనించిన కౌన్సిలర్ చైర్మన్ సత్యం సహకారంతో గత ప్రభుత్వ హయాంలో కాలని రోడ్లను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు, అలాగే ఎ పండుగ వచ్చిన కుల, మత బేదం లేకుండా కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేసేవారు, దాని వలన కాలని లోని యువతి, యువకులు, మహిళలు, పురుషులు,వృద్ధులు మరియు పిల్లలు చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేవారు, మేము కాలనీవాసులు ఎ సమస్య అయినను మీ దృష్టికి తెచ్చిన వెంటనే త్వరితగతిన పూర్తి చేయించారు. కావున మీకు భవిష్యత్తులో మా పూర్తి సహకారం ఉంటుంది అని కాలనీ వాసులు అందరు కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మరియు కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డిలను ఎంతో అభిమానంతో పూల మాల, శాలువాతో సన్మానించి వారి కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా కాలని చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి ని గుర్తు చేస్తూ కల్వకుర్తిని అభివృద్ధి చేసిన క్రమనగానే వారు కొడుకుగా కల్వకుర్తి చైర్మన్ గా ఉండి కల్వకుర్తి ని యెంతో అభివృద్ధితో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు మీరు భవిష్యత్ లో ఇంకా ఎన్నో పెద్ద పదవులు పొంది ఈ కల్వకుర్తిని ముందుకు తీసుకు వెళలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ పరశురాములు, కృష్ణమూర్తి, జగదీష్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, దామోదర యాదవ్, వెంకయ్య, వారి దంపతులు కుటుంబ సభ్యులు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి యువత మార్గదర్శకులవ్వాలి

### వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి
### వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు.ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమన గుంట పల్లి లో ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్ సభ్యులు శంకర్ ప్రసాద్,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ,



ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభం

### రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. మండలం లోనీ గడ్డమీద తండా గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ముద్వేని గ్రామపంచాయతీ పరిధిలోని కోరుసకొండ తండాలో సభావట్ చందులాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి గోవిందపల్లి తండాలో గోవిందపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, చత్రునాయక్, పాండు, మాజీ ఉపసర్పంచ్ రమణ, శారద, పాండు నాయకులు, రమేష్, రాందాస్ , రాజా ,సోమల శివరాం, బన్సీ సైలాల్, మన్య మహేష్, లక్ష్మణ్, రవి ,మల్లేష్, బాల గోపాల్, రాజేందర్, కుమార్, రాజు నాయక్, పాండు నాయక్, దేవు నాయక్, వీర నాయక్, సూర్య రమేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



### ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల లింగమ్మ భర్త మాల కాశన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతురాలు రాములమ్మ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మరియు పంజుగుల గ్రామ దారమోని గణేష్ సహకారంతో లింగమ్మ కుటుంబానికి 50 కి లోల బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్, సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు,తెలంగాణ జాగృతి నాయకుడు దారమోని గణేష్, మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను,మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ ,జక్కుల కొండమ్మ,జక్కుల చిట్టెమ్మ, ముచ్చింతల సాయిలు, ముచ్చింతల వెంకటయ్య,గోరేటి రామస్వామి,జక్కుల ఉషేన్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరోపకారమైన జీవితమే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టింది

### యువత సక్రమమైన మార్గంలో ఉండకపోతే దేశాభివృద్ధి తిరోగమనమే
### గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** జీవితాంతము పరోపకారమైన విధానాలను అవలంబించినందుకు స్వామి వివేకానంద ఒక గొప్ప మహాత్ముడుగా మహర్షిగా పేరు గాన్చాడని, యువత సన్మార్గంలో ఉండకపోతే ఎంత అభివృద్ధి సాధించిన భవిష్యత్తులో తిరోగమనమే అని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారము స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా యువతకు అయన శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వామి వివేకా నంద యువతకు ఒక ఆదర్శప్రాయుడిగా హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటాడని యువత ఆయన మార్గాలను పాటిస్తే భారతదేశ, ప్రపంచ దేశాలలో ముందుంటుందని, కానీ నేడు యువత ఆయన ఆలోచనలకు భిన్నంగా ప్రవర్తిస్తుందని యువత సక్రమమైన మార్గంలో ఉండకపోతే దేశం ఎంత పురోభివృద్ధి సాధించిన తిరోగమనమే కావున మహనీయుల జన్మదిన వర్ధంతిలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి ప్రజలు, యువత,నాయకులు,విద్యార్థులు గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడానికి అడుగులు వేయించే విధంగాప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత క్రీడారంగంలో జాతీయ స్థాయిలో రాణించాలి



### ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని కర్కాస్ తండా మరియు మెదక్ పల్లి గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డితో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత క్రీడారంగం వైపు మొగ్గుచూపడం చాలా సంతోషకరమని ఆటలలో గెలుపు ఓట%శీ% లు సహజంగా తీసుకుని ప్రతి ఒక్కరూ గెలుపే వైపు దిశగా పోరాడాలి అని, గ్రామీణ స్థాయి నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తల్లి త%శీ%డ్రులకు, మనం పుట్టిన గడ్డకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, డేవిడ్, రేణు రెడ్డి, కసిరెడ్డి విజేందర్ రెడ్డి, నరేందర్,రవీందర్ యాదవ్,విష్ణు గౌడ్, డి కృష్ణ, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ,రాజేందర్ యాదవ్,ఉప సర్పంచ్ మాజీ రవి నాయక్,గోపాల్ నాయక్, కృష్ణ నాయక్, సంతోష్ నాయక్,శంకర్, బిచ్య, చందర్, దేవేందర్, పరమేష్,ముక్క నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సంక్రాంతి నుంచి ప్రజలందరికీ మేలు జరగాలి



### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
### మాజీ ఎంపీ రావుల

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల.చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.


# ప్రపంచ యువతను చైతన్యపర్చిన సహనశీలి స్వామి వివేకానంద

### భారత పాశ్చాత సంస్కృతిని యోగాను పరిచయం చేసింది మహాత్మా స్వామి వివేకానంద
### సింగిరెడ్డినిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసినమహనీయుడు వివేకానంద అని కొనియాడారు.విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని దుఃఖం లేని సమాజం అంటే స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా వివేకానందులు వర్తన,పరివర్తన దిశగా సమాజాని నడిపాడనిఅయనకొనియాడారు.అదేవిధంగా మన సంస్కృతిని,వేదాంతాని భారత్ వెలుపల విశ్వ వ్యాపితం చేసిన వివేకానందుడు అనిఅయన అన్నారునిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్,జాత్రు నాయక్,డాక్టర్.డ్యాని యల్,స్టార్.రహీమ్, సూర్యవంశపుయా దరిచిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్,హేమంత ముదిరాజ్, మంద.రాము,పి.సురేష్, నాగరాజు, శివ,లక్ష్మణ్,అఖిలేందర్,ముని తదితరులు ఉన్నార్ను

# యువతే దేశ సంపద



### స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** యువతే మన దేశ సంపదని యువతి యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజ్ గోపీనాథ్ అన్నారు. ఆదివారం వివేకానంద 162 వ జన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టాచ్నిసందర్శించి నివాళ్ళు అర్పించారు, యువతకు నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దృడంగా వులని దృఢమైన శరీరం కలిగినప్పుడే మనసు కూడా దృఢంగా ఉంటుందని, మనిషి ఆలోచనలే తన స్థితిని తెలియజేస్తాయని వివేకానంద స్వామి మాటలెన్నో అయన గుర్తు చేశారు.

# పేకాట స్థావరంపై ఆకస్మికదాడి.....

**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, జనవరి 12:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం తొందర్రావుపేట గ్రామంలో ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 46,590 రూపాయల నగదు, 5 మోటార్ సైకిల్లు , 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం పరుచుకుని కేసు నమోదు తీయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు పేకాట ఆడిన, చట్ట వ్యతిరేఖ పనులు చేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యాదయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం



### మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో కుమ్మరి పెద్ద యాదయ్య (దర్గా కాడి) కడుపు నొప్పితో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3,000 మరియు మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ 3,000 మొత్తం 6000 రూపాయలు వారి కుటుంబానికి అధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు మాజీ సర్పంచ్ రఘుపతి మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాజీ వార్డు సభ్యులు పెంటయ్య, జంగయ్య, శాంలాల్, సాయినాథ్, తదితరులు పాల్గొనీ వారికి సంతాపం తెలియజేశారు.

# మంథని పట్టణంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించగా పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్,కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ..... హిందూ ధర్మం యొక్క విలువలను భారతీయ సనాతన సంప్రదాయం ప్రపంచానికి శాస్త్రీయంగా పరిచయం చేసి సగటు మనిషి సామాజిక జీవనానికి, ప్రపంచ శాంతికి హిందూ సాంప్రదాయ పద్ధతులే శ్రేయస్కరమని వివేకానంద వారు అమెరికాలో జరిగిన చికాగో సర్వమత సమ్మేళనంలో వివరించిన విధా నాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలువేరు సతీష్ , నారమల్ల కృష్ణ , బొల్లంపల్లి లక్ష్మణ్ , పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రావణ్ , పట్టణ జనరల్ సెక్రటరీలు సామల అశోక్ , ఎడ్ల సాగర్, నాయకులు హర్షవర్ధన్ చిన్నారులు సాన్వి గాయత్రి , తన్వి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వివేకానందుడు స్ఫూర్తి



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్,** జనవరి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని,నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.

# జై బీమ్ కాలనీ లో ముగ్గుల పోటీలు



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా) జనవరి 12:** జగదేవపూర్ మండల కేంద్రంలో జై భీమ్ నగర్ కాలనీ లో జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షులు మచ్చ హరీష్ మాట్లాడుతూ కాలనిలో మొట్ట మొదటి సారి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసుల నుంచి మంచి స్పందన వచ్చింది. కాలనీ లోని మహిళలు అందరు పాల్గొన్నారు. ఇదే విదంగా ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు మహిళలు యువతీ యువకులు పాల్గొన్నారు. అదేవిధంగా మొదటి రెండవ మూడవ బహుమతులు అందజేశారు.

# తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### హాజరైనమహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**అగ్నిధార న్యూస్మహబూబ్ నగర్ జిల్లా:** తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం మహబూబ్నగర్ జిల్లా క్యాలెండర్ ఆదివారం నాడు మహబూబ్నగర్ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , ప్రవీణ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు పోంచని శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, ట్రెజరరీ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగదేవపూర్ మాదిగ ఉప కూలాల జేపిసి ఎన్నిక

### మాదిగ జే య సి మండల అధ్యక్షునిగా మాసపాక యాదగిరి

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా)** జనవరి 12: జగదేవపూర్ మాదిగ ఉపకులాల జేఏసీ మండల కమిటీని స్థానిక కూరగాయల మార్కెట్ మార్కండేయ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయడంలో భాగంగా మండలంలోని 18 గ్రామాలలో ఉన్న మాజీ సర్పంచులు ఎంపిటీసీలు వార్డ్ సభ్యులు ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ సంఘాల నాయకులు పాల్గొని ప్రతి గ్రామం నుండి ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జాతరను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల జేఏసీ అధ్యక్షునిగా మాసపాక యాదగిరి ఉపాధ్యక్షులు పోసానిపల్లి రాజు కర్రే యాదగిరి జంగాని ఐలయ్య మరాటి కృష్ణమూర్తి కొలిపాక రాములు దుబ్బాక కుమార్ మచ్చ గణేష్ కురాడపు బాబు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేశం అధికార ప్రతినిధిగా జంగని బాలకృష్ణ సహాయ కార్య దర్శులుగా పోసంపల్లి రమేష్ గుండ్రు ఉప్పలయ్య పైసా స్వామి, మాసపాక కనకయ్య అబ్బి నరసింహులు యాదగిరి కర్రే పద్మారావు ముక్కెర ఇస్తారి మొక్కెర అశోక్ గడ్డమీది మల్లేష్ మన్నే హేమంత్ కుమార్ లింగాల కరుణాకర్ సురేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా తదితరులను ఎన్నుకున్నారు.



# జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**అగ్నిధార న్యూస్ కమన్పూర్ :** కమాన్ పూర్ మండలం కేంద్రంలోని ఆదివరహా దేవస్థానంలో రామగిరి మండలం సెంటినరికాలనీ వాస్తవ్యులు కదారా కళాధర్ రెడ్డి జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీతకు ఉద్యమకారుల ఫోరం సభ్యులు మరియు తెలంగాణ ఉద్యమ కళాకారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం మాట్లాడుతూ విద్యా రంగంలో తను సాధించి, మెడికల్ క్యాంపు పేదలకు, ఉచిత విద్య, మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు, కుల నిర్మూలన కోరకు సహాపంక్తి భోజనాలు ఏర్పాటు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి ముందు ముందు ఇంకా మరెన్నో అవార్డులు రావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షులు మట్ట రాజయ్య, ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, సిహెచ్ ప్రతాపరెడ్డి, కల్లపెల్లి నర్సింగం, సామ్రాట్ టి రాజేశం, భూపల్లి మల్లేష్, అరందల ప్రకాష్, గుర్రాల చంద్రమౌళి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తుకి బానిస కవొద్దు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ :** విశ్వవిజ్ఞాన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రాజెక్ట్ లో భాగంగా మత్తు కి బానిస కావద్దని కరపత్రాలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, మచ్చగిరి రాము కలిసి ఆవిష్కరించారు. నేటి సమాజంలో యువత పెడ ద్రోవ పడుతూ యువత భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు అంటూ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకి బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది.విశ్వ విజ్ఞాన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రోగ్రాం లో భాగంగా 1000 గ్రామాలు, ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అరుణ్ కుమార్ తెలియజేశారు.నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, చిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతూ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ త్రాగడం వలన పిల్లల్లో కలిగే మార్పులు పట్ల వారిని గుర్తించి వారిని చిన్న పిల్లలుగా ఉన్నపుడే కౌన్సెలింగ్ ద్వారా మాన్పించే ప్రయత్నం చేయవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతుందని, దాని వలన పిల్లల్లో చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చిన్న విషయాలకి ఇతరుల మీద ఆధారపడటం, ప్రతి దానికీ డల్ గా అవడం, నిద్రలేమి, ఆందోళన, ఒక్కదగ్గర సరిగా ఉండకపోవడం, వీటిని భరించలేక మత్తుకు బానిస అవడం లాంటివి జరుగుతుంటాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే మత్తు పదార్థాల వంటి వాటికి అలవాటు కాకుండా చూడవచ్చు అంటూ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లవేల్లి శంకర్ . మట్ట శంకర్, రంగు సత్యనారాయణ, జంగపల్లి అజయ్,పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కొయ్యడ సతీష్, జంగపల్లి రాజేష్, చిప్పకుర్తి సత్యనారాయణ , భూ0పల్లి మొండయ్య, బర్ల సదానందం, రణవేని లక్ష్మినారాయణ, వడ్లకొండ తిరుపతి,జంగపల్లి సారయ్య, కుక్క సతీష్, జంగపల్లి శ్రీనివాస్,తణుకు సుధాకర్, గుర్రాల చంద్రమౌళి, మహ్మద్ ఇక్బాల్, ఇంతియాజ్, యూసఫ్ లల్లు, మనోహర్, కాంపల్లి స్వరాజ్, జంగపల్లి శేఖర్, సాన సురేష్, మల్యాల తిరుపతి,మోర ప్రశాంత్, ఆరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిపార్టీ కోసం పని చేస్తే పదవులు తప్పకుండా వస్తాయి

### బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువకృష్ణ

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** ఎవరైతే పార్టీ కోసం కష్టపడి పని చేస్తారో వారికి తప్పకుండా పదవులు వస్తాయని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువకృష్ణ అన్నారు.మహమ్మదాబాద్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు గా మూస నరసింహ ముదిరాజ్ ను రాష్ట్ర పార్టీ నియమించడం తో ఆదివారం నాడుమండల పరిధిలో బూత్ కమిటీ అధ్యక్షులు మండల పార్టీ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు బిజెపి పార్టీలో గుర్తింపు ఉంటుందని అలాగే పదవులు వస్తాయని తెలిపారు. నూతనంగా ఎన్నికైనబిజేపీ మండల అధ్యక్షుడు మూసనరసింహ మాట్లాడుతు గత 15 ఏళ్లుగా బీజేపీ జెండా పట్టి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చూసిన పట్టు వదలకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాన్ను గుర్తించి ఈ పదవి ఇవ్వడాన్ని బదుగు వర్గాలకు అంకితం చేస్తున్నా రాష్ట్ర పార్టీ. నాపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని నిజాయితీగా మండలంలో పార్టీనీ మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి కాశీ నాథ్.గుళ్ల శ్రీనివాస్ ఈశ్వర్. పవన్. అంజీ. హరి ప్రసాద్.నవీన్. రమేశ్ నాయక్.బోయ రాఘవేందర్ కేశవులు. వడ్డే కృష్ణ. తిరుపతి. బోయిని శ్రీను. దస్తయ్యా. రాములు. రమేష్ నాయక్. రాహుల్ . మైబూ. రాజు నాయక్. కుర్వా మల్లేష్. పుట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ మండల అధ్యక్షపదవి బడుగు బలహీన వర్గాలకు దక్కిన గౌరవం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**మహామ్మదాబాద్: తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా ఈ విజయం సాధించి బీజేపీ మండల అధ్యక్షుడు గా మూస నరసింహ ముదిరాజ్ ను రాష్ట్ర పార్టీ నియమించడం జరిగింది మండల పరిధిలో బూత్ కమిటీ అధ్యక్షులు మండల పార్టీ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బిజేపీ మండల అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ నేనూ గత 15 ఏళ్లుగా బీజేపీ జెండా పట్టి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమినీ చూసిన పట్టు వదలని విక్రమార్కుడిలా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాన్ను గుర్తించి ఈ పదవి ఇవ్వడాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేస్తున్నా రాష్ట్ర పార్టీ. నాపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని నిజాయితీగా మండలంలో పార్టీనీ మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కృషి చేస్తాను తెలియజేశారుఈ కార్యక్రమంలో కుర్వ కృష్ణ వికరాబాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మండల అధ్యక్షుడు మూస నరసింహ. మండల ప్రధాన కార్యదర్శి కాశీ నాథ్.గుళ్ల శ్రీనివాస ఈశ్వర్. పవన్. అంజీ. హరి ప్రసాద్.నవీన్. రమేశ్ నాయక్.బోయ రాఘవేందర్ కేశవులు. వడ్డే కృష్ణ. తిరుపతి. బోయిని శ్రీను. దస్తయ్యా. రాములు. రమేష్ నాయక్. రాహుల్ . మైబూ. రాజు నాయక్. కుర్వా మల్లేష్. పుట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**అగ్నిధారన్యూస్. మందమర్రి జనవరి 12. :** మందమర్రి పట్టణం మార్కెట్ ఏరియా లో వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేయడం జరిగింది.అనంతరం సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాటాడుతూ...నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి వివేకానంద.కుల,మత,లింగ,జాతి బేధాలు లేకుండా.. ఆయన ఒక నిదర్శనం. యువతకు ఒక రోల్ మోడల్.బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ,ఆయన జ్ఞాపకాలు, నింపిన స్ఫూర్తి 1000 ఏళ్లకు చెరగని అధ్యాయం వివేకానందది.ఇప్పుడున్న సమాజంలో యువత, డాక్టర్ వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో...

ఉపధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్,పట్టణ అధ్యక్షుడు నాదిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పటేల్,ఎండి జావిద్ పాషా, మాయరమేష్,సతీష్,రమేష్ పృధ్విరాజ్, షారుక్,పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరాలపై కోటపల్లి పోలీసుల దాడులు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 12. :** కోటపల్లి మండలంలోని నాగంపేట బొప్పరం గ్రామ శివారున ఉన్న అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారని, ముందస్తు సమాచారం మేరకు స్థావరంపై ఆదివారం ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో .. తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు, 10 కోళ్ళు ,7 మొబైల్స్ రూ.59వేల780 నగదును స్వాధీనం చేసుకొన్నారు.అలాగే 4 బైక్‌లు సీజ్ చేశారు. పోలీసుల రాకను గమనించిన పందేం రాయుళ్లు తమ వాహనాలను అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.పట్టుబడిన నిందితుల వివరాలుజనగామ మల్లయ్య, సన్నాఫ్,లాస్మయ్య.50 ఇయర్స్,నేతకానీ,కొండా పేట్ పొట్టల రాజేందర్. సన్నాఫ్,ముత్తయ్య. 30 సంవత్సరాలు, నేతకానీ,కొండా పేట్ సునాట్కారి రాజేష్ సన్నాఫ్ రామయ్య,35 ఇయర్స్,నేతకానీ, కొండా పేట్ దుర్గం రమేష్ తండ్రి పేరు, పరదేశీ, 25 సంవత్సరాలు, సంవత్ నాగం పేట్

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com